www.aksharadarbar.com
మంగళవారం 23, జూలై 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :144 | పేజీలు : 05 | వెల : 05

ఎంజీఎం సూపరింటెండెంట్ గా మురళి

వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ గా డాక్టర్ సీహెచ్ మురళి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనస్తిసియా ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ మురళికి ప్రభుత్వం ఎంజీఎం సూపరింటెండెంట్ గా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించింది. రెండున్నరేళ్ల నుంచి ఎంజీఎం సూపరింటెండెంట్ గా పనిచేసిన డాక్టర్ వి.చంద్రశేఖర్ కొద్ది రోజుల క్రితం ములుగు వైద్య కళాశాలకు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మురళికి ఎంజీఎం హాస్పిటల్ వైద్యులతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

–అక్షరదర్బార్, వరంగల్

04

నిర్మలమ్మ పద్దు



- పార్లమెంట్‌లో 2024-25 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్
- నిరుద్యోగులు, రైతులు, గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట
- 9 రంగాలపై ఫోకస్..
- ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా రికార్డు
- బీహార్, ఏపీకి పెద్ద ఎత్తున కేటాయింపులు..
- తెలంగాణకు మొండిచెయ్యి!
- అన్ని వర్గాలకు శక్తినిస్తుందంటూ ప్రధాని మోదీ ప్రశంసలు
- కుర్చీని కాపాడుకునే ప్లాన్ అంటూ రాహుల్‌గాంధీ విమర్శలు

02

యావత్ దేశం ఆతృతగా ఎదురుచూసిన బడ్జెట్‌ను కేంద్రం మంగళవారం ప్రవేశపెట్టింది. ఉదయం 11 గంటలకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో 2024-25 వార్షిక బడ్జెట్ వివరాలు వెల్లడించారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రధానంగా 9 అంశాలకు కీలక ప్రాధాన్యం కల్పించారు. ఉపాధి కల్పన, రైతులు, యువత, మహిళలు, పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. మొత్తంగా ఏడుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రిగా నిర్మల రికార్డు సృష్టించారు. గతంలో మురార్జీ దేశాయ్ పేరు మీదున్న రికార్డు (ఆరుసార్లు)ను ఆమె అధిగమించారు. ఇక బడ్జెట్‌లో బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు పెద్దఎత్తున కేటాయింపులు జరపగా, తెలంగాణకు మొండిచెయ్యి చూపినట్లు విమర్శలు వస్తున్నాయి. ఈసారి నిర్మలా సీతారామన్ ప్రకటించిన బడ్జెట్ పూర్తిగా మోదీ తన కుర్చీని కాపాడుకునేందుకు వినియోగించుకున్నారని ప్రతిపక్షాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.

- అక్షరదర్బార్, ఢిల్లీ

అసెంబ్లీ రేపటికి వాయిదా..

- లాస్య నందిత మృతికి సంతాప తీర్మానం
- సభలో ప్రవేశపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ్యులు
- కేసీఆర్ ఛాంబర్‌పై కేటీఆర్ అసంతృప్తి

02

చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా గుమ్మడి శ్రీదేవి నియామకం

03

- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ
- విధేయతకు పట్టం
- టీడీపీ పార్టీ నుంచి జీఎస్ఆర్ వెంటే..

స్మిత సబర్వాల్ వ్యాఖ్యలపై సీతక్క సీరియస్

- ఆమె తన ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని హితవు
- ఫిజికల్ ఫిట్‌నెస్ గురించి స్పందించడం తప్పు అంటూ ఫైర్

04

బీఆర్ఎస్ శాసనమండలి పక్షనేతగా సిరికొండ

బీఆర్ఎస్ శాసనమండలి పక్ష నేతగా సిరికొండ మధుసూదనాచారి నియమితులయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మధుసూదనాచారి బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు. ఆయన్ను శాసనమండలి పక్ష నేతగా నియమించినట్లు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ మంగళవారం ప్రకటించారు. నడికూడ మండలం నర్సక్కపల్లె గ్రామానికి చెందిన మధుసూదనాచారి గతంలో శాసనసభ స్పీకర్ గా పనిచేశారు.

- అక్షరదర్బార్, పరకాల

03